తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ **శాసనసభ** తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 172 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | బుధవారం 27 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# భూసేకరణ త్వరగా చేస్తే పనులు చేపడతాం

## రేవంత్ రెడ్డికి రామ్మోహన్ నాయుడు హామీ



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో భూసేకరణ ఎంత త్వరగా పూర్తైతే అంత త్వరగా ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేపడతామని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఈరోజు కేంద్రమంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్ విమానాశ్రయ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు.

- ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన తెలంగాణ సీఎం
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి
- భద్రాద్రి కొత్తగూడెంలో విమానాశ్రయం కావాలన్న సీఎం
- నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్న రామ్మోహన్ నాయుడు

మిగతా »»3లో

### ప్రధాని మోదీని కలవనున్న
# తెలంగాణ భాజపా
## ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు




- ప్రధాని మోదీని కలవనున్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు
- నేడు ఉదయం 11 గంటలకు పార్లమెంట్ ప్రాంగణంలో భేటీ
- ప్రధానితో మోదీ సమావేశం కోసం బయలుదేరిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

మిగతా »»3లో

### మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో
# మళ్లీ ఫుడ్‌పాయిజన్..
## 21 మందికి అస్వస్థత




3లో

- దారుణం..వారంలో మూడోసారి ఫుడ్ పాయిజన్
- మక్తల్ - మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్
- మధ్యాహ్న భోజనం తిని 20 మంది విద్యార్థులకు వాంతులు
- తల, కడుపు నొప్పితో విలవిలలాడిన విద్యార్థులు

### ప్రజాపాలన అంటే ఇదేనా..
# వరుస ఫుడ్ పాయిజన్‌ని
## ఘటనలపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



3లో

**శాసనసభ / హైదరాబాద్ :** గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి శైలజ మృతి చెందిన 24 గంటల్లోనే.. నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మరో ఫుడ్ పాయిజన్ ఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బంగారు భవిష్యత్తుకై పుస్తకాల బ్యాగులు పట్టుకుని పాఠశాలకు వెళ్లిన పిల్లలు.. పురుగులు పట్టిన అన్నం తిని,బాధ భరించలేక కడుపు పట్టుకుని రోదిస్తుండటం చూసి ఓ తల్లిగా నా మనసు కలచివేసిందని పేర్కొన్నారు. ఇదే పాఠశాలలో కలుషితమైన ఆహారం తిని 30 మంది ఆసుపత్రిలో చేరిన వారం లోపే.. మరో సారి ఫుడ్ పాయిజన్ ఘటన జరగడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రతి పది రోజులకు ఒక పసి ప్రాణం పోతున్నా కూడా సర్కారులో చలనం లేదని మండిపడ్డారు. ఇదేనా ప్రజా పాలన అంటే అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# రాహుల్ గాంధీకి
# బ్రిటన్ పౌరసత్వం...
## ఈ అంశాన్ని పరిశీలిస్తున్నామన్న కేంద్రం

- భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నేత పిటిషన్
- స్పందన తెలియజేయాలని కేంద్రానికి అలహాబాద్ హైకోర్టు ఆదేశం
- డిసెంబర్ 19వ తేదీ లోగా నిర్ణయించాలన్న హైకోర్టు

3లో



# గెలిస్తే ఈవీఎంలు మంచివి..
# ఓడితే ట్యాంపరింగా?
## సుప్రీంకోర్టు

**ఢిల్లీ / శాసనసభ :** దేశవ్యాప్తంగా తాజాగా జరిగిన లోక్ సభ ఎన్నికలతో పాటు పలు ఎన్నికల ఫలితాల తర్వాత ఈవీఎంల బదులు పేపర్ బ్యాలెట్లను వాడాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి. దేశంలో ఈవీఎంల ట్యాపరింగ్ జరుగుతోందని, ఫలితాలు కాస్త ఆలస్యమైనా పేపల్ బ్యాలెట్ల వాడకమే మిన్న అన్న వాదన వినిపిస్తోంది.



మిగతా »»3లో

# ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే..
## విద్యార్థిని ప్రాణం తీసిన పాపం
# ఊరికే పోదు.




**శాసనసభ / హైదరాబాద్ :** ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిని పోలీసులు అడ్డుకోవడంపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆతల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. తల్లిదండ్రుల ఆవేదనను ప్రపంచానికి చూపేందుకు వెళ్తున్న మీడియాను సైతం గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో బ్యారికెడ్లు వేసి అడ్డుకోవడం అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా »»3లో

# ప్రపంచ వ్యాప్తంగా 33శాతం
## వ్యాక్సిన్లు,జనరిక్ ఔషధాలు
# తెలంగాణ నుంచే

మిగతా »»3లో




# ఈవీఎంలు వద్దు,
# మాకు బ్యాలెట్
## పేపర్లు కావాలి..ఖర్గే డిమాండ్..



3

**ఢిల్లీ / శాసనసభ :** హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవీఎం)లపై ఆరోపణలు గుప్పిస్తున్నారు.

# రాజ్యాంగ దినోత్సవం రోజున...
## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

- రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ పాలన చేయాలని కేటీఆర్ సూచన
- లేదంటే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరిక
- దొడ్డిదారిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని మండిపాటు
- తెలంగాణను పోలీసు రాజ్యంగా మార్చారని విమర్శలు



3

శాసనసభ
తెలుగు దినపత్రిక

బుధవారం 27 నవంబర్ - 2024

## ఇంటింటి సర్వే వివరాల నమోదుకుహెల్ప్ డె స్క్

**తుర్కయంజాల్,నవంబర్ 26(శాసనసభ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే వివరాల నమోదుకు తుర్కయంజాల్ పురపాలక సంఘం కార్యాలయం లో హెల్ప్ డె స్క్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ కె.అమరేందర్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో సర్వే దాదాపు పూర్తయిందని అనివార్య కారణాల వల్ల సర్వేలో వివరాలు నమోదు చేయించుకోనివారి కోసం ఈనెల 27., 28 తేదీల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. పూర్తి వివరాలకు ఫోన్: 90144 91650, 98662 94894 ఫోన్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వాలి

- 23 న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ను విజయవంతం చేయాలి.
- ఈ నెల 28,29 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు.
- సీఐటీయూ




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన 10 నెలల బిల్లులు, 5నెలల వేతనాలు, గుడ్ల పైసలు 5 నెలలు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న, సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు ఇవ్వాలని ఇవ్వాలని నేడు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా డి ఇ ఓ ఆఫీసులో వినతి అందజేయడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2400 మంది కార్మికులు పనిచేస్తున్నరని అన్నారు. నెలల తరబడి కార్మికులు బిల్లులు వేతనాలు సకాలంలో రాకపోయినా అప్పులు చేసి వంటలు చేసిపెడుతున్నామని అన్నారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు ఇవ్వకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేసి వండి పెడుతున్న భోజనం బిల్లులే ఇవ్వకపోవడంతో అప్పులు చేసి పెట్టి ఇబ్బందుల పాలవుతుంటే ఇప్పుడు జావ కాసి పోయాలని వత్తిడి తెస్తున్నారని అన్నారు. అదనంగా జావ కాయడానికి బిల్లులు ఇస్తేనే కాసిపోస్తమని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఎన్నికల ముందు మా ప్రభుత్వం వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10,000 వేతనం ఇస్తానని హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టారు. ఆ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలు కూడా ఇవ్వలేక పొంతుందని విమర్శించారు.పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని లేని ఈ నెల 28,29 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 16,17 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి సరిత, నాయకులు పద్మ,రాధ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది



**శాసనసభ / హైదరాబాద్ :** అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందని, గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, పేమెంట్ సక్రమంగా జరుగుతున్నాయని కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసిందని, రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారన్నారు.ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉందని, సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు. ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను జరుపబోతున్నామని, దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసామన్నారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వ్యాఖ్యానించారు.

## హాస్టల్ విద్యార్థులకు పురుగుల అన్నం



**శాసనసభ / హైదరాబాద్ :** మహబూబ్ నగర్ కలెక్టర్ బంగ్లా దగ్గర ఉన్న ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ లో మంగళవారం విద్యార్థులకు పెడుతున్న అన్నంలో పురుగులు వచ్చిన చోటు చేసుకుంది.సమాచారం తెలుసుకునిన తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు అక్కడికి చేరుకొనిచేరుకు న్నారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రతిరోజు ఇలానే పురుగులు వస్తున్నాయని, హాస్టల్ ను ఎవరు సందర్శించడం చేయడం లేదని విద్యార్థులు వాపోయారు. తక్షణమే వార్డెన్వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

# సమతా మూర్తికి ఘన నివాళి

### - పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు.




**మర్రిగూడ (చింతపల్లి) శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్రిగూడెం మండలం తమ్మడపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వాలే రాజ్యాంగానికి మూలస్తంబాలని సమాన హక్కుల కోసం ఉద్యమించాలని దానికోసం బోధించు,సమీకరించు, పోరాడు అనే సందేశం ఇచ్చిన విశ్వ మానవుడు సమతా మూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. అంబేద్కర్ తాను రాసిన రాజ్యాంగాన్ని ఏ ఒక్క కులానికో మతానికి పరిమితం కాకుండా సబ్బండ వర్గాల కోసం మానవాళి మనుగడ కోసం రాశాడని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందించడంలో రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆ మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా భవిష్యత్ తరాల వారి జీవితాలు మెరుగుపడే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపించాలని ఈరోజు భారతదేశం గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా నడుస్తుందంటే అది మహనీయుడు రాసిన రాజ్యాంగం వలన అని తెలంగాణ అస్తిత్వ పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు నడిపిన పోరాటంతో పాటు ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం కూడా సాధించుకోవడం జరిగిందని, కాబట్టి అలాంటి మహనీయుని జీవితాన్ని పాఠశాలలో కళాశాలలో విద్యార్థులు చదువుకునే విధంగా రాజ్యాంగ పీఠికను అందుబాటులో ఉండే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అలాంటి మహనీయుని ఆలోచన విధానాన్ని అమలుపరచి ఆయన బాటలో మనం నడిచి జ్ఞానాన్ని సంపాదించి ప్రయోజకులమైనప్పుడు మాత్రమే సమతా మూర్తికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈసందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు చేల్లం బాలసుందర్, యంజాల యాదగిరి, యంజాల అనిల్, చేల్లం రమేష్, భానుచందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ముదిగొండ రమేష్, జిల్లా రమేష్, మహమ్మద్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన కోళ్ల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

### - డిఆర్డిఓ శ్రీలత







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు మరియు రాజ్యాంగం ఆమోదించిన రోజుని పురస్కరించుకొని వివిధ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీలత పాల్గొన్నారు. ఎలిమినేడు గ్రామంలో నాటు కోళ్ల పెంపకానికి మహిళా సంఘాల ద్వారా లబ్ధి పొందిన బుట్టి రాధికకు ఉపాధి హామీ పథకం ద్వారా 2,99,600 రూపాయలతో మంజూరు అయిన కోళ్ల షెడ్డు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. అదేవిధంగా ఉపాధి హామీలు ఎక్కువ రోజులు పనిచేసిన కూలీ కవితను మొక్కల పెంపకంలో శ్రద్ధ వహించిన గణేష్ ను , గ్రామంలో పారిశుధ్య కార్మికురాలు రాములమ్మను పూలమాలతో శాలువలతో సత్కరించడం జరిగినది. భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. మహిళా సంఘాలకు లోన్లు ద్వారా లబ్ధి పొందుతున్న వివిధ లబ్ధిదారులు కలిసి వారు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఎంబ్రాయిడింగ్ వర్క్ రెడీమేడ్ బట్టల షాపు, గూడ్స్ ట్రాలీ, బోరు మోటర్లు బావి నుంచి తీసే యంత్రం, మొదలగు యూనిట్లను నిర్వహిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడి లోను పూర్తి చేయగానే పెద్ద మొత్తంలో బ్యాంకు లింకేజీ ద్వారా లోన్లు మంజూరు చేయనున్నట్లు వారికి తెలియజేసినారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేటి నుండి పనులు మంజూరు తీసుకొని మార్చి 31 వ తారీకు వరకు మంజూరైన పనులను పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించినారు. మంజూరు చేసి ఇవ్వవలసిన పనులు మహిళా సంఘాల ద్వారా లబ్ధి పొంది పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న లబ్ధిదారులకు పశువుల షెడ్లు, మహిళా సంఘాల ద్వారా లబ్ధి పొంది పెరటి కోళ్లను పెంచుకుంటున్న లబ్ధిదారులకు కోళ్ల షెడ్డును, నాడప్ కంపోస్ట్ , కంపోస్ట్,పొలం బాటలు, పండ్ల తోటలు , 20 మీటర్లు పొడవు 20 మీటర్లు వెడల్పు మూడు మీటర్లు లోతు గల ఫారం పాండ్స్, ఇంట్లో వాడుకున్న నీరు బయటికి రాకుండా భూమిలో ఇంకేటట్టు మ్యాజిక్ సోఫిట్స్, ప్రభుత్వము పండ్ల తోటలను ప్రోత్సహించే ఉద్దేశంతో విస్తారంగా రైతులకు ఉపాధి హామీ ద్వారా చేయూతనివ్వనున్నట్టు కాబట్టి రైతులందరూ కూడా జామా మామిడి సపోటా మునగా సీతాఫల్ అల్లనేరేడు వంటి పండ్ల తోటలు పెంచుకోవాలని అదేవిధంగా రైతులు తమ పొలము చుట్టూ కందకాలపై కూడా వన్ ప్లాంటేషన్ కి ఉందా కొబ్బరి చెట్లు కూడా పెంచుకుంటానికి అవకాశం ఉందని తెలియజేసినారు. మహిళా సంఘాలలో ఇప్పటివరకు సభ్యులుగా లేని వారి అందరిని కూడా వివిధ సంఘాలలోకి ఆహ్వానించి వాళ్ళందరిని గ్రూప్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నవీన్ రెడ్డి గారు ఏపీ డి నరేందర్ రెడ్డి, ఏపీ డి సూర్య రావు,ఎంపీడీవో వెంకటమ్మ గారు ఎంపీ ఓ లక్పతి నాయక్, ఎలిమినేడు గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ , ఏ పీ ఓ తిరుపతి చారి, ఏపిఎం రవీందర్, పంచాయితీ కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

## మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు: కాంగ్రెస్ ఎంపీ చామల




**శాసనసభ / హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు పార్లమెంట్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ. బీజేపీకి రాజ్యాంగంపై ఏమాత్రం నమ్మకం లేదని విమర్శించారు. ప్రజల దృష్టిని మరల్చి అధికారంలోకి రావడమే వారికి కావాలని ఆరోపించారు. 2000 సంవత్సరంలో వాజపేయి ప్రభుత్వం ఉన్నప్పుడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మార్పులు తీసుకు రావడానికి జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూలుస్తూ బీజేపీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి



**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను,అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సి.ఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్చార్జి మంత్రులు, ఇన్చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని హెచ్చరించారు. .ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను జరుపబోతున్నాం. దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, ఆదర్శ రైతులతో రైతు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లాలో రైతు సదస్సు.. ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా



**శాసనసభ / హైదరాబాద్ :** ఈనెల 28 , 29 , 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు పండుగ విజయవంతం గా నిర్వహించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి పనిచేయాలని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజానర్సింహా, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణా రావు లు అన్నారు.మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 28,29,30 తేదీలలో నిర్వహించే రైతు సదస్సు ఏర్పాట్లపై నేడు సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. చిన్నారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, కలెక్టర్లు, ఎస్.పి లు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని, ముఖ్యంగా రైతు రుణ మాఫీ తో రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుండి 30 వేల మంది రైతులకు లబ్ది చేకూరిందని గుర్తు చేశారు. రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ఈ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు. ఈనెల 28 న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందని, ఈ మొదటి రోజు సదస్సుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారని, ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గా తాను ప్రారంభిస్తానని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తుమ్మల చెప్పారు. రెండోరోజైన 29 న మహబూబ్ నగర్ జిల్లాయేతర ప్రాంతాలనుండి రైతులు హాజరవుతారని, 30 న రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారని వివరించారు. మొదటి రెండు రోజులు ప్రతీ రోజు 5000 మంది రైతులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 30 వ తేదీన సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ మూడు రోజులు రైతు సదస్సు వేదికపై ఆదర్శ రైతులచే ప్రసంగాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై వివరణలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాలకు చెందిన ఆదర్శ రైతులచే ప్రసంగాలు, విజయగాథలపై వీడియో ప్రదర్శనలు ఉంటాయని వివరించారు.

## చంద్రబాబు సర్కార్‌కు రాంగోపాల్ వర్మ కౌంటర్..ఎవరి మనోభవాలు దెబ్బతీశాయట..!



శాసనసభ / హైదరాబాద్ : వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారని ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టీడీపీ కార్యకర్తలు ఆయనపై పెద్ద ఎత్తున ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు చేసి, ఆయన్ను విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు.అయితే పోలీసులు ఇచ్చిన నోటీసులపై రామ్ గోపాల్ వర్మ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, అదుపులోకి తీసుకోవడానికి పోలీసులు ఆయన ఇంటికి చేరుకున్నారు. ఆయన్ను అరెస్ట్ చేయాని పోలీసులకు నిరాశ ఎదురైంది. రామ్ గోపాల్ వర్మ ఇంట్లో లేకపోవడంతో పోలీసులు వెనుతిరిగారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ కోసం పోలీసులు గాలిస్తున్నారు.అయితే తాజాగా రామ్ గోపాల్ వర్మ దీనిపై ఓ వీడియో విడుదల చేశారు. పోలీసుల నోటీసులకు తాను ఏడవడం లేదని, వణికిపోవడం లేదని చెప్పారు. తాను సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు ఎవరి మనోభావాలో దెబ్బతీశాయట అంటూ మళ్లీ వ్యంగ్యంగా కామెంట్స్ చేశారు. తాను పోస్టు పెట్టిన వారికి కాకుండా.. ఇంకెవరో మనోభావాలు దెబ్బతింటే ఈ కేసులు, సెక్షన్లు ఎలా వర్తిస్తాయన్నారు. సినిమా పనిలో ఉండడం వల్ల స్పందించడం కుదరలేదని, తనకు వచ్చిన నోటీసులకు తాను సమాధానం ఇచ్చానని రామ్ గోపాల్ వర్మ గోపాల్ వర్మ తెలిపారు.

## రఘురామను హింసించిన మాజీ సీఐడీ అధికారి అరెస్ట్ ! నెక్ట్స్ వీరేనా ?



శాసనసభ / హైదరాబాద్ : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి రెబెల్ ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుని రాజద్రోహం కేసులో అరెస్టు చేసి కస్టడీలో హింసించారు.ఈ వ్యవహారంలో అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ విజయ్ పాల్ ను ఇవాళ రెండోసారి విచారణకు పిలిచిన పోలీసులు అరెస్టు చేశారు. ఉదయం నుంచీ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో జరిగిన విచారణ అనంతరం ఆయన్ను అరెస్టు చేశారు.వైసీపీ హయాంలో రఘురామకృష్ణంరాజును అరెస్టు చేశాక కస్టడీలో హింసించిన ఆరోపణలపై గుంటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో సీఐడీ మాజీ ఏసీపీ విజయ్ పాల్ ను నిందితుడిగా చేర్చారు. అయితే తనకు బెయిల్ ఇవ్వాలని, ఈ కేసును కొట్టేయాలని కోరుతూ ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. దీంతో ఆయన ఇవాళ ఒంగోలు ఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరయ్యారు. సాయంత్రం వరకూ విచారణ తర్వాత ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.గతంలో రఘురామను టార్చర్ చేసిన కేసులో విజయ్ పాల్ తో పాటు ఐపీఎస్ లు సీతారామాంజనేయులు, సునీల్ కుమార్ తో పాటు మాజీ సీఎం జగన్ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరిలో విజయ్ పాల్ ను అరెస్టు చేయడంతో త్వరలో మిగతా వారిని కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటివరకూ ఐపీఎస్ లను ఈ కేసులో విచారణకు పిలవలేదు. అయినా విజయ్ పాల్ విచారణలో అప్పట్లో ఏం జరిగిందో చెప్పడంతో దాన్ని ఆధారంగా చేసుకుని ఆయన్ను అరెస్టు చేసారు.

## రాహుల్ గాంధీకి బ్రిటన్ పౌరసత్వం... ఈ అంశాన్ని పరిశీలిస్తున్నామన్న కేంద్రం

రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన పౌరసత్వం అంశాన్ని పరిశీలిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, కాబట్టి ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని పిటిషన్ దాఖలైంది.బీజేపీ నేత, న్యాయవాది విఘ్నేష్ శిశిర్ అలహాబాద్ హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. ఆయన పౌరసత్వం అంశంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. డిసెంబర్ 19వ తేదీ లోగా నిర్ణయించాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.పిటిషనర్ శిశిర్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీకి భారత్‌తో పాటు యూకేలో పౌరసత్వం ఉందనేందుకు ఆధారాలు లభించాయన్నారు. ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. భారత చట్టాల ప్రకారం ఒక పౌరుడికి భారత్‌తో పాటు మరో దేశంలో పౌరసత్వం ఉండకూడదని గుర్తు చేశారు. అలా ఉంటే ఒక దేశ పౌరసత్వం రద్దవుతుందన్నారు. ఈ క్రమంలో రాహుల్ పౌరసత్వాన్ని భారత ప్రభుత్వం రద్దు చేస్తుందని భావిస్తున్నామన్నారు.

## గెలిస్తే ఈవీఎంలు మంచివి.. ఓడితే ట్యాంపరింగా?: సుప్రీంకోర్టు

ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇదే అంశంపై దాఖలైన ఓ పిటిషన్ పై కీలక తీర్పు వెలువరించింది.దేశంలో జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌కు తిరిగి వెళ్లాలని కోరుతూ దాఖలైన ఓ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. దాన్ని తోసిపుచ్చుతూ కీలక తీర్పు ఇచ్చింది. మీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) ట్యాంపరింగ్ జరగవని, ఓడిపోయినప్పుడు మాత్రమే ఇలా ఈవీఎంలు ట్యాంపరింగ్‌కు జరుగుతాయా అని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాలే తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పిటిషనర్ ను ప్రశ్నించింది.ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బు, మద్యం లేదా ఇతర వస్తువులతో ప్రభావితం చేసినట్లు తేలితే కనీసం ఐదేళ్లపాటు అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిటిషనర్ కేఏ పాల్ సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. మీకు ఇలాంటి అద్భుతమైన ఐడియాలు ఎలా వస్తాయని ప్రశ్నించింది. మూడు లక్షల మంది అనాథలు, 40 లక్షల మంది వితంతువులను రక్షించిన సంస్థకు అధ్యక్షుడు ఎవరు అని కేఏ పాల్ ను ప్రశ్నించింది.అలాంటి సేవా నేపథ్యం కలిగిన మీరు రాజకీయాల్లోకి ఎందుకు దూరుతున్నారని సుప్రీంకోర్టు కేఏ పాల్ ను ప్రశ్నించింది. టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని అన్నారని, ఏపీ సీఎం చంద్రబాబు, విపక్ష నేత జగన్ కూడా ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని చెప్పారని పిటిషనర్ తెలిపారు. చంద్రబాబు ఓడిపోయినప్పుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని అన్నారని, ఇప్పుడు జగన్ ఓడిపోయి అదే అంటున్నారని కేఏ పాల్ తెలిపారు.

## తెలంగాణాకు గాల్లో తేలిపోయే శుభవార్త చెప్పిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు!



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్రానికి విమానాశ్రయాల విషయంలో శుభవార్త చెప్పారు కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు. నేడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యి తెలంగాణాలో నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణా రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సహకరించాలని వారు కోరారు. వరంగల్ తో పాటు పెద్దపల్లి, భద్రాద్రి, కొత్తగూడెం అదిలాబాద్ లో విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. సెకండ్ టైర్ పట్టణాలలో విమానాశ్రయాల ఏర్పాటు అవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్ళారు.ఇక తెలంగాణా సీఎంతో పాటు మంత్రుల బృందం భేటీపైన మాట్లాడుతూ తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణంపై సానుకూలంగా స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం చాలా వేగంగా పనులు చేస్తుందని, ఇప్పటికే భూసేకరణకు సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన తెలిపారు.ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.వరంగల్‌తోపాటు మరో మూడు భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారని పేర్కొన్నారు.ఇక పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో సాధ్యాసాధ్యాలను స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే ఆపై భూసేకరణకు వెళ్లవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అక్కడ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. దీనిపై రక్షణ శాఖ మంత్రిత్వ శాఖతో మాట్లాడతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం వల్లే కేసీఆర్ సీఎం అయ్యారన్న జగ్గారెడ్డి




శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ముందుండటం వల్లే 2014, 2018లో ఆ పార్టీకి తెలంగాణ ప్రజలు అవకాశం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం వల్లే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారని గుర్తుంచుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రమే ఉంటే కాంగ్రెస్ లేదా టీడీపీ అధికారంలో ఉండి ఉండేవన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకలిస్తామని కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు కేటీఆర్ వయస్సు ఎంత?ఆయన శక్తి ఎంత? కాంగ్రెస్ మర్రిచెట్టు వేరు నుంచి వచ్చిన మొక్క కేసీఆర్ అన్నారు. కేటీఆర్ తన వయస్సుకు మించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వ్యూహాల ముందు, కాంగ్రెస్ పార్టీ ముందు ఆయన వయస్సు, శక్తి ఎంత అన్నారు. కాంగ్రెస్ వయస్సు 140 సంవత్సరాలు అయితే కేటీఆర్ వయస్సు 53 కావొచ్చు అన్నారు.

## ఈవీఎంలు వద్దు, మాకు బ్యాలెట్ పేపర్లు కావాలి..ఖర్గే డిమాండ్..

తాజాగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మంగళవారం మాట్లాడుతూ.. ఈవీఎంలకు బదులు బ్యాలెట్ పేపర్‌ని ఉపయోగించాలని సూచించారు. "మనం అందరం కలిసికట్టుగా ముందుకు సాగి వారిని పక్కకు నెట్టాలి. ఎన్నికల గురించి నేను మాట్లాడకూడదని అనుకుంటున్నాను. కానీ పేద, అణగారిన వర్గాల ఓట్లు వృధా కాబోతున్నాయని నేను ఖచ్చితంగా చెబుతాను. వారందరూ బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయాలని డిమాండ్ చేయాలి." అని ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగే "సంవిధాన్ రక్షక్ అభియాన్" కార్యక్రమంలో చెప్పారు.మాకు ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటేయాలని కోరతున్నామని, అప్పుడు వారి పరిస్థితి ఏంటో, ఎక్కడుంటారో తెలుస్తుందని బీజేపీని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌కి తిరిగి వెళ్లాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ని ఈ రోజు సుప్రీంకోర్టు కొట్టేసింది. ఎన్నికల్లో ఓడినప్పుడే ఓటింగ్ మిషన్లు ట్యాంపరింగ్ గుర్తుకు వస్తుందా..? అని ఘాటు వ్యాఖ్యలు చేసింది.బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరగడానికి రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తరుపున ప్రతీ ఒక్కరూ బ్యాలెట్ పేపర్ విధానాన్ని తిరిగి పొందేలా ప్రచారాన్ని ప్రారంభిస్తామని, మేము ఇతర రాజకీయ పార్టీలో కూడా మాట్లాడుతున్నామని, రాహుల్ గాంధీ ఉద్యమం ప్రారంభించాలని ఖర్గే కోరారు. అంతకుముందు, మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాన్ని తాము అంగీకరించడం లేదని, ఈవీఎం సమస్యను ఎవరూ సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లో 288 సీట్లకు గానూ బీజేపీ కూటమి 233 సీట్లను కైవసం చేసుకుంది. బీజేపీ సొంతగా 132 సీట్లు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలకే పరిమితమైంది.మొత్తంగా ప్రతిపక్ష ఇండియా కూటమి 49 సీట్లను మాత్రమే గెలుచుకుంది. హర్యానా ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ ఈవీఎంలని తప్పుపట్టింది. అయితే, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటింగ్ యంత్రాలు సురక్షతంగా, పటిష్టంగా ఉన్నాయని చెప్పారు.

## రాజ్యాంగ దినోత్సవం రోజున... సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నియంతృత్వ ధోరణి వదిలేయాలని ఆ లేఖలో సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజాస్వామ్య పాలన చేయాలన్నారు.లేదంటే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.రాజ్యాంగ దినోత్సవం రోజున ఈ లేఖ ద్వారా మీ రాజ్యాంగ వ్యతిరేక పాలనను తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. పౌరుల హక్కులను కాలరాస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను, స్ఫూర్తిని పూర్తిగా ఉల్లంఘిస్తోందని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు. కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకత కారణంగా రాష్ట్రంలోని అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఒక్కసారైనా గౌరవించకపోవడం బాధ కలిగిస్తోందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా దొడ్డిదారిన ఎమ్మెల్యేలను మీ పార్టీలో చేర్చుకున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు కూడా నామినేటెడ్ పదవులు ఇస్తున్నారని విమర్శించారు. ప్రాథమిక హక్కు అయిన ప్రసంగ స్వేచ్ఛను తొక్కిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించినా కేసులు పెడుతున్నారని, మీడియా ప్రతినిధులపై కూడా దాడులు, తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో పోలీసుల వేధింపులు ఎన్నడూ లేనంతగా పెరిగాయని ఆ లేఖలో ఆరోపించారు. మీ పాలనలో తెలంగాణ ఒక పోలీస్ రాజ్యాంగా మారిపోయిందని ముఖ్యమంత్రిని ఉద్దేశించి రాసిన లేఖలో పేర్కొన్నారు.మీ కుటుంబ సభ్యులు రాజ్యాంగేతర శక్తిగా పాలనలో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. మీ నిర్ణయాలతో మీ సోదరులు క్విడ్ ప్రోకో విధానంలో లబ్ధి పొందుతున్నారని ఆ లేఖలో కేటీఆర్ రాసుకొచ్చారు.హైడ్రా మరో రాజ్యాంగేతర శక్తి అని మండిపడ్డారు. మార్పు అనే నినాదంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రజలు ఆ మార్పు ఏమిటో గుర్తించారన్నారు

( మొదటి పేజీ తరువాయి )

## భూసేకరణ త్వరగా చేస్తే పనులు చేపడతాం: రేవంత్ రెడ్డికి రామ్మోహన్ నాయుడు హామీ

స్పందించిన కేంద్రమంత్రి... భూసేకరణ ఎంత వేగంగా చేపడితే అంత త్వరగా విమానాశ్రయ నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లోనూ విమానాశ్రయ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఆయా ప్రాంతాల్లో విమానాశ్రయ నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు.**తెలుగువాడిగా రెండు రాష్ట్రాలను సమానంగా చూస్తా** సీఎం రేవంత్ రెడ్డితో పలు విమానాశ్రయ నిర్మాణాలు, స్థలాలపై చర్చించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా వరంగల్ విమానాశ్రయం త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. ఒక తెలుగువాడిగా తనకు అవకాశం ఉన్నందున... ఏపీతో పాటు తెలంగాణను సరిసమానంగా చూస్తానని, ఎక్కడ విమానాశ్రయాలు అవసరమో చూస్తామన్నారు. రెండు రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.

## ప్రజాపాలన అంటే ఇదేనా.. వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరిగింది. మంగళవారం నాడు మధ్యాహ్న భోజనం తిని 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పలువురు విద్యార్థులు తీవ్రమైన కడుపు నొప్పితో విలవిలలాడిపోయారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు.మాగనూరు పీహెచ్‌సీలో విద్యార్థులకు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న పలువురిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మాగనూరులో ఫుడ్ పాయిజన్ జరగడం ఈ వారంలో ఇది మూడోసారి. దీనిపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే.. విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదు.

వాంకిడి గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని చెప్పారు. ప్రభుత్వం తమ తప్పేం లేదన్నట్లు వ్యవహరించినంత మాత్రాన విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం అంటూ దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్నాం కానీ, ఆ రాజ్యాంగ సూత్రాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తుంగలో తొక్కుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియాపై కఠిన ఆంక్షలని విమర్శించారు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## ప్రపంచ వ్యాప్తంగా 33శాతం వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే: శ్రీధర్‌బాబు

టీకాలు, జనరిక్ ఔషధాలు, క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ప్రపంచ గమ్యస్థానంగా వృద్ధి చెందిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు వెల్లడించారు.లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగిస్తోందన్నారు. మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన ఇండో–బెల్జియన్ లైఫ్ సైన్సెస్ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా 33శాతం వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతాయని గుర్తు చేశారు.కొత్త అవకాశాలు, అనుకూల వాతావరణంతో బెల్జియం లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఇక్కడ నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. యూరోపియన్ యూనియన్‌లో రెండో అతిపెద్ద ఔషధ ఎగుమతిదారుగా ఉన్న బెల్జియం.. ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన ఆవిష్కరణలతో ముందంజలో ఉందని శ్రీధర్ బాబు వెల్లడించారు. బలమైన భాగస్వామ్యం ద్వారా రెండు దేశాలు పరస్పర ప్రయోజనం పొందగలవన్న విశ్వాసం తనకుందని పేర్కొన్నారు.

## ప్రధాని మోదీని కలవనున్న తెలంగాణ భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు రేపు ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్నారు. వారికి ప్రధాని రేపు ఉదయం 11 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. రేపు ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో వారు కలవనున్నారు. ప్రధాని మోదీతో సమావేశం కోసం కమలం పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నారు.తెలంగాణలో తాజా పరిణామాలపై వారు ప్రధానితో చర్చించనున్నారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా పాల్గొంటారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన జరుగుతోంది. కులగణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు ఉండనున్నాయి. ఈ భేటీ సందర్భంగా ఈ అంశం కూడా చర్చకు వచ్చే అవకాశముందని అంటున్నారు.

## మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మళ్లీ ఫుడ్‌పాయిజన్.. 21 మందికి అస్వస్థత

నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరిగింది. మంగళవారం నాడు మధ్యాహ్న భోజనం తిని 50 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పలువురు విద్యార్థులు తీవ్రమైన కడుపు నొప్పితో విలవిలలాడిపోయారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు.మాగనూరు పీహెచ్‌సీలో విద్యార్థులకు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న పలువురిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మాగనూరులో ఫుడ్ పాయిజన్ జరగడం ఈ వారంలో ఇది మూడోసారి. దీనిపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు, మహబూబ్‌నగర్ కలెక్టర్ బంగ్లా దగ్గర ఉన్న ఎస్సీ బాలిక కాలేజీ హాస్టల్‌లో విద్యార్థులకు పెడుతున్న అన్నంలో పురుగులు వచ్చాయి. దీనిపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. ప్రతిరోజు ఇలానే భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు చెప్పారు.

శాసనసభ
బుధవారం 27 నవంబర్ - 2024

## ఫాన్సీ నెంబర్లకు పెరుగుతున్న క్రేజ్.. ఒక్కరోజులో 52 లక్షల పైచిలుకు బిడ్




**శాసనసభ / హైదరాబాద్ :** ప్రతిరోజూ మార్కెట్లోకి విభిన్న ఫీచర్లతో ఉన్న వాహనాలు ప్రవేశిస్తున్నాయి. కొందరు తమకు నచ్చిన వాహనాన్ని కొనుగోలు చేయడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసేందుకు కూడా సిద్ధంగా ఉంటారు.అంతేకాదు, తాము కొనుగోలు చేసిన వాహనం ప్రత్యేకంగా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నంబరును కూడా ప్రత్యేకంగా తీసుకోవాలని భావిస్తారు. ఖర్చు ఎంతైనా సరే, ఇష్టమైన వాహనానికి ఫ్యాన్సీ నంబర్ దక్కించుకోవడంలో వెనుకాడరు. ఇందుకోసం వేలంపాటలో పాల్గొని ప్రత్యేక నంబర్లు పొందుతారు. ఈ ఉత్సాహం రవాణా శాఖకు మంచి ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. ఈ నేపథ్యంలోనే రవాణా శాఖ లో ఫాన్సీ నెంబర్ లకు క్రేజ్ విపరీతంగా పెరుగుతోంది.. ఖైరతాబాద్ ఆర్టీఏ పరిధిలో ఒక్కరోజులో 52 లక్షల 52 వేల 283 రూపాయల బిడ్ పలికింది..TG 09 D 0001 నెంబర్ కోసం 11 లక్షల 11 వేల 111 రూపాయలతో రుద్రరాజు రాజీవ్ కుమార్ సొంతం చేసుకున్నారు. TG 09 D 0009 నెంబర్ 10 లక్షల 40 వేలకు మెగా ఇంజనీరింగ్ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారు సొంతం చేసుకున్నారు. TG 09 C 9999 నెంబర్ ని 7లక్షల 19 వేల 999 రూపాయలకు శ్రీయాన్ కన్స్ట్రక్షన్స్ సొంతం చేసుకున్నారు. TG 09 D 0006 నెంబర్ ని 3 లక్షల 65 వేల రూపాయలకు పోరస్ అగ్రో ఫుడ్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సొంతం చేసుకున్నారు.. TG 09 D 0005 నెంబర్ వేగ శ్రీ గోల్డెన్ డైమండ్స్ వారు దక్కించుకున్నారు.

## మహిళలను లక్షాధికారులు చేసేందుకు ప్లాన్.. 19 రకాల వ్యాపారాల గుర్తింపు



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రజలకు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలోకు హాజరైన మాట్లాడారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామన్నారు. మహిళలను లక్షధికారులను చేసేందుకు 19 రకాల వ్యాపారాలను గుర్తించినట్లు తెలిపారు.మహిళలు తయారు చేసిన వస్తువులను హైదరాబాద్ శిల్పారామంలో అమ్ముకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో 53 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ ప్రమాణాలుతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెచ్చామని.. భూపాలపల్లి ములుగు రెండు కళ్ల లాగ అభివృద్ధి చేస్తామన్నారు.భూపాలపల్లి నియోజక వర్గానికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## జాతీయ రహదారుల భూసేకరణపై ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యంపై మంత్రి సీరియస్



**శాసనసభ / హైదరాబాద్ :** జాతీయ రహదారుల భూసేకరణపై ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీరియస్ అయ్యారు. రైతులకు అడ్వాన్సులు వెయ్యకుండా భూసేకరణ ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు.సంవత్సరాలు గడుస్తున్న మన్నెగూడ రోడ్డు పనులు ఎందుకు ప్రారంభించడం లేదని అడిగారు. వచ్చేవారం మన్నెగూడ పనులు ప్రారంభించండి.. మనం ప్రజల కోసం, రైతుల కోసం పని చేస్తున్నాం - కాంట్రాక్ట్ సంస్థల కోసం కాదు అని ఆయన తెలిపారు. పనులు చేయని కాంట్రాక్టర్లను ఫోర్ క్లోజ్ చేయండి అని సూచించారు. పనులు జరుగుతున్న రోడ్ల వద్దకు వచ్చి జరుగుతున్న పనుల తీరును పర్యవేక్షిస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఇక, కట్టే విరగదు - పాము చావదు అన్నట్టు వ్యవహరిస్తే ఇంకా పదేండ్లైన ఒక్క రోడ్డు వేయలేం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. భూసేకరణకు డబ్బులు ఇవ్వండి - కలెక్టర్లతో కలిసి వేగంగా భూసేకరణ చెయ్యండి తేల్చి చెప్పారు. అలాగే, పంటల సీజన్ మొదలైతే భూసేకరణ సాధ్యం కాదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 400 అర్బిట్రేషన్ కేసులు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయి?.. అవార్డు ప్రకటించిన పనులు చేయకపోతే ఎలా అంటూ అధికారులను ప్రశ్నించారు. సీఎంతో సమీక్షించే నాటికి పనుల్లో పురోగతి ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మత్తు పదార్థాలకు అడ్డాగా హైదరాబాద్.. భారీగా గంజాయి పట్టివేత



హైదరాబాద్ నగరం రోజురోజుకి మాదకద్రవ్యాలకు అడ్డాగా మారుతోందా అని అనిపిస్తోంది. గత కొద్దిరోజుల నుంచి నగర పోలీసులు, ఎస్టీఎఫ్ పోలీసులు దాడుల నేపథ్యంలో పబ్బులు, ప్రవేట్ పార్టీలలో పెద్ద సంఖ్యలో ఈ మత్తు పదార్థాలు దొరుకుతున్నాయి. మరోవైపు కొందరు గంజాయి విక్రయించే గ్యాంగులు నగరంలో హల్చల్ చేస్తున్నాయి. ఎవరికైనా గంజాయి, డ్రగ్స్ కావాలంటే కేవలం ఫోన్ చేస్తే చాలు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడికి డెలివరీ చేసేలా సేవలు అందిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే తాజాగా మరోసారి హైదరాబాద్ మహానగరంలో మత్తు పదార్థాలు దొరికాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు చూస్తే..గంజాయి, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డీ బాస్ట్ ఏది కావాలన్నా ఇస్తామని కస్టమర్లకు ఫోన్లు చేస్తూ డ్రగ్స్ అమ్మకాలు జరిపే ముఠాను మంగళవారం ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గోల్కొండ ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని షేక్‌పేట్, టోలీ చౌక్ ప్రాంతాల్లో కార్లలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒక కారులో ఒక యువతి, ఒక వ్యక్తి కూర్చోని ఉన్నారు. మరో వ్యక్తి స్కూటీపై వచ్చి గంజాయి ప్యాకెట్‌ను కారులో ఉన్న వ్యక్తులకు ఇస్తూ ఉండగా.. ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. స్కూటీపై వచ్చిన వ్యక్తి వద్ద నుంచి ఒక కిలో గంజాయి స్వాధీనం చేసుకున్న, అనంతరం కారులో తనిఖీలు నిర్వహించగా అందులో 1.7 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దింతో మొత్తంగా 2.7 కిలోల గంజాయి, 11గ్రాముల ఎండిఎంఎ, 3 ఎల్ఎస్‌డీ బాస్ట్ లభించాయి.గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ పట్టుబడిన నిందితుల్లో సాయి బాబు, వెంకటరెడ్డి, సోనియా ఎలిషా అలియాస్ ప్రియాంకలను అరెస్టు చేసి గోల్కొండ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. డ్రగ్స్‌ను ఎస్టీఎఫ్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సై శ్రీనివాస్, శ్రీకాంత్, సాయి కుమార్, కరణ్, ప్రసాద్, తరుణి, నిఖిల్ లు పట్టుకున్నారు. ఒకే చోటు మూడు రకాల డ్రగ్స్‌ను అమ్మకాలు జరుపుతున్న నిందితులను పట్టుకున్న ఎస్టీఎఫ్ సిబ్బందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి అభినందించారు.

## సుప్రీంకోర్టు తీర్పు అత్యంత బాధాకరం.. సుప్రీం తీర్పుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులే కారణం



**శాసనసభ / హైదరాబాద్ :** జేఎన్జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందే. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణం. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయి. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలు.నేటి సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్వాక, నిర్లక్ష్య ఫలితమే. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికొస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టుల చేసిన తప్పేమిటి? ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష? పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా?నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అద్దె కట్టలేక, పిల్లలు ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమైనాయి.ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అట్లాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం.' అని బండి సంజయ్ తెలిపారు.

## ఆ బాలికను చూసి చలించిపోయిన కొండా సురేఖ.. మంత్రి చేసిన పనికి నెటిజన్ల ప్రశంసలు



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వ పనులు, రాజకీయ కార్యక్రమాలతో నిత్యం బిజీగా బిజీగా ఉండే మంత్రి కొండా సురేఖ.. విమర్శలు, వివాదస్పద ఆరోపణలతో విరుచుకుపడటమే కాదు.. ఓ చిన్నారి పట్ల స్పందించిన తీరుతో తన కటువైన మాటల వెనుక ఓ సున్నితమైన మనసు ఉందని చాటుకున్నారు. మంగళవారం (నవంబర్ 26న) మధ్యాహ్నం సమయంలో పెద్దపల్లి జిల్లాకు వెళ్తున్న మంత్రి మానవత్వాన్ని చాటుకున్నారు. కారులో వెళ్తున్న సమయంలో తల్లిదండ్రులతో కలిసి రోడ్డు పక్కన వెళ్తున్న ఓ చిన్నారి చెప్పులు లేకుండా నడుస్తుండటాన్ని మంత్రి సురేఖ గమనించారు. వాళ్లు బీహార్‌కు చెందిన కూలీలని తెలుసుకున్న.. మంత్రి ఆ బాలిక పరిస్థితి చూసి చలించిపోయారు.వెంటనే సిబ్బందికి చెప్పి కాన్వాయ్ ఆపి.. ఆ చిన్నారిని కారు ఎక్కించుకొని చెప్పుల దుకాణంలోకి తీసుకెళ్లారు. దగ్గరుండి ఆ పాపకి చెప్పులు కొనిచ్చారు. అంతేకాదు..ఆ చిన్నారి చిరిగిపోయిన డ్రెస్ వేసుకోవటంతో.. బట్టల దుకాణానికి తీసుకెళ్లి.. ఆ పాపకు డ్రెస్సులు కూడా కొనిచ్చారు. ఆ తర్వాత పాపను తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. మంత్రి చేసిన పనిని నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

## త్వరలోనే హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ పనులు చేస్తాం: ఎన్వీఎస్ రెడ్డి



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణపై ఆ సంస్థ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రప్రథమంగా పీపీపీ మోడల్ లో ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేయగలిగాం..ప్రపంచంలో చాలా దేశాలతో పాటు మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ సిస్టమ్ ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో విజవంతం కాలేకపోయిందన్నారు. ఇక, మొదటి దఫాలో 69 కిలో మీటర్లలో 57 స్టేషన్లు ఉన్నాయి. అవి మియాపూర్ నుంచి ఎల్బీ నగర్ మధ్య 29 కిలోమీటర్ల ఉంది.. అలాగే, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మధ్య 11 కి.మీటర్లు.. నాగోల్ నుంచి రాయదుర్గం మధ్య 29 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. ఇక, ఒకప్పుడు మెట్రో వద్దని నగరంలో అనేక ఆందోళనలు జరిగాయి.. కానీ ఇప్పుడు మెట్రో కావాలని అడుగుతున్నారు.. నా దిష్టి బొమ్మలు కాల్చిన వారు.. ఈరోజు సన్మానాలు చేస్తున్నారని నా పుస్తకంలో రాశానని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు.అలాగే, గతంలో ఢిల్లీ తర్వాత హైదరాబాద్ మెట్రో గతంలో రెండవ స్థానంలో ఉండేది అని మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు మనం గత కొన్నేళ్లుగా రెండో దశ పనులు ప్రారంభించుకోలేక పోయామన్నారు. దీంతో మనం మూడవ స్థానంలోకి పడిపోయాం.. బెంగుళూరు, ఇతర నగారాల్లో చాలా స్పీడ్ గా ఫేస్ లు వారీగా పనులు జరుగుతున్నాయి.. ఈ విషయాన్ని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో నేను చెప్పడం జరిగింది.. ఇలాగే మనం రెండవ దశ పనులు ప్రారంభం చేయకపోతే లాస్ట్ కి పడిపోతమని తెలిపినట్లు పేర్కొన్నారు. దీంతో సిఎం రేవంత్ చాలా పకడ్బందీ ప్రణాళికతో వెళ్దామన్నారు.. మాకు ఇచ్చిన ఇంస్ట్రక్షన్ లో ఆర్డినరీ పబ్లిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మెట్రో అభివృద్ధి చేయాలన్నారు.. అభివృద్ధి అంటే కేవలం పశ్చిమ దిక్కు మాత్రమే కాదు నగరం మొత్తం ఉండాలన్నారు. ఇక, 76.4 కిలో మీటర్ల కోసం 5 కారిడార్లు కోసం ప్రిపేర్ చేశామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.కాగా, కేంద్ర ప్రభుత్వం 90 శాతం %= ా ౖ% కావాలని కోరింది. ఒక్కో చోట ఫ్లై ఓవర్ కొన్ని చోట్ల ఫ్లై ఓవర్ పై నుంచి మెట్రో రైల్ ను ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. నాగోల్ టు శంషాబాద్ 36.8 కిలో మీటర్లు.. రాయదుర్గం టూ కోకపేట్ 11. 6 కిలోమీటర్లు.. ఎంజీబీస్ %-% చాంద్రాయణగుట్ట 7.5 కి.మీ.. మియాపూర్ నుంచి పటాన్ చెరువు 13.4 కిలోమీటర్లు.. ఎల్బీనగర్ టూ హయత్ నగర్ 7.1 కిలోమీటర్లు .. చంద్రయాన్ గుట్ట వద్ద జంక్షన్ ఏర్పాటు చేసే ఛాన్స్ ఉందన్నారు.ఇక, హైదరాబాద్ రోజురోజుకి విస్తరణ జరుగుతోంది.. హయత్ నగర్ టూ పఠాన్ చెరువు మధ్య 50 కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఇదంతా ఒకే కారిడార్ కిందకు రాబోతుంది.. దీంతో మెట్రో ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతుంది అని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. జనరల్ ట్రాఫిక్ చాలా వరకు తగ్గుతుంది.. సమయం కూడా తగ్గుతుందన్నారు. అలాగే, ఎయిర్ పోర్ట్ కారిడార్.. నాగోల్ టూ శంషాబాద్ విమానాశ్రయం యావరేజ్ స్పీడ్ 35 కిలోమీటర్లు ఉంటుంది.. ఇదీ స్ట్రెయిట్ లైన్ దీంతో ఇంకా స్పీడ్ పెరిగే అవకాశం ఉందన్నారు. మొత్తం 24 స్టేషన్లు ఉంటాయి.. దీని మధ్య దూరం 36.8 కిలో మీటర్లు ఉండనుంది. అలాగే, రాయదుర్గం నుంచి కోకపేట్ మధ్య 11.6 కిలో మీటర్ల మేర దూరం ఉండనుంది. ఇందులో 8 స్టేషన్లు ఉంటాయి.ఎంజీబీస్ టూ చంద్రయాన్ గుట్ట మధ్య 7.5 కిలో మీటర్ల దూరానికి 6 స్టేషన్లు ఉంటాయి. శాలిబండ పేరు పైన కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. షా అలి బండ అని పెట్టామన్నారు.. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణ చేస్తున్నాం.. అందరూ అభిప్రాయాలతో ఏదీ బాగుంటే అదే పేరు పెడుదాం.. అలాగే, మియాపూర్ టూ పఠాన్ చెరువు మధ్య 10 స్టేషన్లతో 13.4 కిలో మీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ రానుంది.. కేవలం 1.6 కి.మీ వరకు ప్లాన్ చేస్తున్నామన్నారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ 7.1 కిలో మీటర్లకు 6 స్టేషన్లు ఉండనున్నాయి. దీంతో పాటు ఎయిర్ పోర్ట్ ఏరియాలో 1.6 కిలోమీటర్ అండర్ గ్రౌండ్ మెట్రో రానుంది.. ఇప్పుడు డబుల్ డ్యూ గడర్ సిస్టమ్ కి వెళ్తున్నాం.. ప్రభుత్వ విధానంలో చేయబోతున్నాం.. కాబట్టి ఫ్లెక్సిబులిటీ ఎక్కువగా ఉంటుందన్నారు. మెట్రో దిగటానికి ఎక్కడానికి కూడా ఇంకా ఎక్కువ వెసులుబాటు సౌకర్యాలు కల్పించబోతున్నాం.. ఎయిర్ పోర్ట్ కారిడార్ 3లక్షల 70 వేల మంది ప్రయాణం చేసే అవకాశం ఉంది.. మియాపూర్ నుంచి పఠాన్ చెరువు రూట్ లో 1.70 లక్షల వరకు ప్రయాణం చేసే ఛాన్స్ ఉందని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం నాడు తెలంగాణ బీజేపీ ఆసక్తికర పోస్ట్




**శాసనసభ / హైదరాబాద్ :** భారత రాజ్యాంగ దినోత్సవం నాడు తెలంగాణ బీజేపీ ఓ ఆసక్తికర పోస్ట్ చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగ విలువలను అనుక్షణం కాపాడుతున్నారని చెప్పుకొచ్చింది.రాజ్యాంగాన్ని గౌరవాన్ని కాపాడుతూ మోడీ ప్రజా యోగ్యమైన పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. సత్యమేవ జయతే నినాదమే ఊపిరిగా సదా రాజ్యాంగ రక్షణలో నరేంద్ర మోడీ అంటూ పేర్కొనింది. న్యాయ వ్యవస్థలో మార్పులు, ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ పరిరక్షణలో భాగమేనని తెలంగాణ భారతీయ జనతా పార్టీ వెల్లడించింది.ఇక, రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ నారీ శక్తి బిల్లు పరిష్కరణ, రాజ్యాంగ బద్ధంగానే ట్రిపుల్ తలాక్ సమస్యకు సమాధానం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలంగాణ బీజేపీ తెలిపింది. అలాగే, రాజ్యాంగానికి లోబడే అయోధ్య రామ మందిర వివాదానికి చెక్ పెట్టినట్లు పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగంలో పొందుపర్చిన విలువలను నిలబెట్టడానికి నా జీవితంలో ప్రతి క్షణం అంకితం చేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పిన మాటలను తెలంగాణ బీజేపీ ఎక్స్‌లో ఈ రోజు (మంగళవారం) పోస్ట్ చేసింది.




తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

|| బుధవారం 27 నవంబర్ - 2024 || పేజీలు : 4

## అభివృద్ధి పనులు వేగవంతం : ఎమ్మెల్యే రంగారెడ్డి

### తాటిపర్తి, అయ్యవారిగూడ, చౌదర్పల్లి గ్రామాలలో పర్యటన





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 26) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా... తాడిపర్తి గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లకు 60 లక్షలు నిధులు మంజూరు చేశారు. అయ్యవారు గుడా , ఈ నెక్కింది తండ కు ఎన్ ఆర్ జీఎస్ నిధుల నుండి 18 లక్షలు నిధులు మంజూరు చేశారు. చౌదర్పల్లి గ్రామానికి 16 లక్షలు నిధులు కేటాయించి అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. యాచారంలో ఏదైనా అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ కృషితోనే అని అన్నారు. అధికారులు అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలలో వాటర్ సమస్య, తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యు-ువకులకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలన్నారు. శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిల్లా కంటి శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నాయిని రాజేందర్ రెడ్డి, రమావత్ శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ దూసరి రమేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంచాల మండలంలో వివిధ అభివృద్ధి

## కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

### - రంగాపూర్,చీదేడు గ్రామాల్లో సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం.







**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** మంచాల మండలంలోని రంగాపూర్, చీదేడు గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభహోత్సవం కొరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేయడం జరిగింది. సుమారు రెండు గ్రామాలలో 50 లక్షల అంచనా విలువలతో సిసి రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు.చీదేడు గ్రామంలో మహిళల కోసమై డ్వాక్రా భవనం కోసం 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో వివిధ సమస్యల పైన ప్రజలతో మాట్లాడి వాటి పరిష్కారానికి అక్కడే ఉన్న అధికారులను అడిగి సమస్యలను పరిష్కరించారు.ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ఉన్న అన్ని గ్రామాలను దఫాల వారీగా అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మహిపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ సి శేఖర్ గౌడ్, రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి,డైరెక్టర్లు జనగ వెంకటేష్, వింజమూరు రామిరెడ్డి, జిల్లా నాయకులు రమాకాంత్ రెడ్డి, మిద్దె శ్రీనివాస్ గౌడ్, చీమల జంగయ్య, వాజీద్, సుంకరి పాండు గౌడ్, నూతనగంటి సదానందం,బుగ్గ రాములు, మంగ శ్రీను,కారింగు జంగయ్య,కిషన్ నాయక్, ఎరపుల రాజు, బి బాలయ్య యాదవ్,చంద్రయ్య, మాసయ్య, ఎల్లేశా, సురేష్,కోటి నాయక్, మాధవరెడ్డి,ప్రభు,శేఖర్ గౌడ్,వెంకటరమణ గౌడ్, కాట్రోత్ రాజు, నర్సింగరావు, చీదేడ్ గ్రామ నాయకులు రజనీకాంత్ రెడ్డి,శేఖర్ రెడ్డి, డి రామకృష్ణ,జి మహేందర్,పి గణేష్, అనిల్, జి మధు, డి రమేష్, కె శ్రీనివాస్, టి యాదయ్య, పి పట్టాభి, ఐ శ్రీకాంత్ మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సికిందర్ రెడ్డి, ఎరుపుల సురేష్, భరత్ రెడ్డి,శివ మాధవ్,మంచాల మండల అధికారులు డిఈ అబ్బాస్ గారు,ఎంపీడీవో, ఎమ్మార్వో తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మర్రిగూడెం మండలంలో పలు

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం







**చండూర్ (మర్రిగూడెం), శాసనసభ న్యూస్ నవంబర్ 26 :** మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడెం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.పాత గ్రామపంచాయతీ భవన ఆవరణ మొత్తం కలియతిరిగి నూతనంగా నిర్మించే భవనానికి పలు మార్పులు సూచించారు. ఎమ్మెల్యే శివన్నగూడెంలో త్వరలోనే మహిళా సమాఖ్య భవన్, సబ్ సెంటర్, రెండు అంగన్వాడి కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మిస్తామని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భవన నిర్మాణాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపుకు గురైన భూనిర్వాసితులు బయట ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని మర్రిగూడెం ఎమ్మార్వో స్థానిక పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. మర్రిగూడెం మండల పరిధిలోని కోట్టాల గ్రామంలో 12 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడీ సెంటర్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చింతపల్లి మండల నాయకులు. కార్యక్రమంలో చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య,స్టేట్ కన్వీనర్ నల్లవెల్లి సంజీవ,మండల కార్యదర్శి బండి సైదులు,చింతపల్లి మాజీ ఎంపిటిసి నల్లవెల్లి సదానందం,సింగర్ కూన యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నెరవేరిన దశాబ్దాల కల బీటీ రోడ్డు ప్రారంభోత్సవంతో

# హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**నాంపల్లి న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మునుగోడు నియోజకవర్గం లోని నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలో సాగర్ హైవే దేవత్ పల్లి గేటు నుండి శర్బాపురం గ్రామం వరకు 4 కోట్ల 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5.7 కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..నాంపల్లి మండలానికి మల్లేపల్లి దేవరకొండ పట్టణాలకు వెళ్లడానికి సాగర్ హైవే వరకు దశాబ్ద కాలంగా రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది.. మల్లేపల్లి నాంపల్లికి రాకపోకలకు రవాణా అసౌకర్యంగా ఉండేది..కాంగ్రెస్ ప్రభుత్వం కొలువైన తర్వాత ఈ రోడ్డుపై ప్రయాణించే పది గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే గారు రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించారు.. పనుల జాతరలో భాగంగా ఈరోజు కొత్తగా నిర్మించిన రోడ్డు ప్రారంభించడంతో 10 గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి రఘుపతి రెడ్డి పూల పూల వెంకన్న గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ ముదిగొండ దుర్గయ్య ముదిగొండ మల్లేష్ పూలపాక వెంకటేష్ పూలపాక నారాయణ కొండల్ రత్నాకర్ సైదులు బొల్లంపల్లి గణేష్ బత్తుల పాల్గొన్నారు.

## ఒకేరోజు అనారోగ్యంతో ముగ్గురు వృద్ధులు మృతి

## చింతుల్ల గ్రామంలో విషాదఛాయలు పలువురి నేతల పరామర్శ

**యాచారం, శాసనసభ న్యూస్ ( నవంబర్ 26) :** మండల పరిధిలో చింతుల్ల గ్రామంలో ఒకేరోజు ముగ్గురు వృద్ధులు సామర్ది లక్ష్మయ్య, వడ్ల జంగయ్య, విజప జనార్ధన్ మృతి చెందడంతో గ్రామంలోని విషాదఛాయలు అలముకున్నాయి. మంగళవారం అనంతరం... బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంకని ఈశ్వర్, మాజీ సర్పంచ్ సత్యపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కంకర్ల రమేష్, మాజీ ఉపసర్పంచ్ అంబోజ్ రమేష్ మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారికి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.







## నల్గొండ,ఖమ్మం,వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ జాబితను క్షుణ్ణంగా పరీక్షించాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్.**

**చింతపల్లి,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న చింతపల్లి బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ,ఖమ్మం,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఓటు నమోదు ప్రక్రియను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం స్థానికంగా ఓటు కలిగిన వారు మాత్రమే ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్న ఓటర్ దరఖాస్తును సంబంధిత అధికారులు (బి ఎల్ ఓ) లు ఆ ఓటును పరిశీలించి నిర్ధారణ చేస్తారు. కానీ చింతపల్లి మండలంలో మొదటి జాబితాను పరిశీలిస్తే నూటికి 80 శాతం స్థానిక హితరులే ఎమ్మెల్సీ ఎలక్షన్ కు ఓటు హక్కు పొందినారు. కావున ఇప్పటికైనా స్థానికేతరులను ఓటర్ జాబితా నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.



## విద్యాభారతి ఉన్నత పాఠశాలలో "లా డే" సదస్సు

**- విద్యార్థులకు రాజ్యాంగం అంశాలపై అవగాహన కల్పించిన న్యాయవాదులు.**

**- విద్యార్థులు నిబంధనలకు విరుద్ధంగా వాహనారలు నడిపి తే చర్యలు తప్పవు.**





**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** "లా దినోత్సవం" పురస్కరించుకొని మంగళవారం నాడు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక విద్యాభారతి ఉన్నత పాఠశాలలో సదస్సును ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్, రుదయ్య స్వామి, న్యాయవాది రాఘవేంద్ర నాయక్ నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగ అంశాలపై అవగాహన కల్పించారు.న్యాయవాదులు మాట్లాడుతూ "లా డే" విశిష్టతపై,భారత రాజ్యాంగంపై,చట్ట విధానాలపై విద్యార్థులకు తెలియజేసారు.ప్రాథమిక హక్కులు,ఆదేశ సూత్రాలపై అవగాహన కల్పించారు. సరైన వయసు వచ్చేవరకు వాహనాలు నడపకూడదని, ఒకవేళ పై నిబంధనలకు విరుద్దంగా వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైతే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాలకు,మహిళలకు,విద్యార్థులకు,న్యాయాన్ని అందుకోలేని నిరుపేదలకు న్యాయాన్ని అందించాలనే సదుద్దేశంతో లీగల్ సర్వీసెస్ సంస్థలు ఏర్పడ్డయని, ఆ సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మోటారు వాహనాల చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడలో..ఘనంగా

# రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, అందరినీ సమానంగా చూడాలని, అందరికీ అవకాశాలివ్వాలని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చని ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం కల్పించినవే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ అంబేద్కర్ కమిటీ సభ్యులు బోసుపల్లి వీరేష్, నరుకుడి సహదేవ, నల్లోల యాదయ్య, నరాల మల్లేష్, నరాల రఘు, కొంగరి నరసింహ, నల్లోల బుగ్గ రాములు, నరాల జంగయ్య, అజయ్ లతోపాటు మడుపు వెంకటేష్, మంత్రి యాదయ్య, శ్రీను, శబీర్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చింతపల్లి మండలం హరిజనా పురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంబాలపల్లి శేఖర్, మాజీ అధ్యక్షులు చెట్టిపల్లి చిరంజీవి, అమ్మ ఆదర్శ పాఠశాల కంబాలపల్లి నరసమ్మ, రామకృష్ణ, ఇంచార్జ్ సెక్రటరీ ప్రియాంక, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ శేషు ఉపాధ్యాయులు ఉష, లలిత తదితరులు పాల్గొన్నారు.



# శీతాకాలం జాగ్రత్తలు తప్పనిసరి

## ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు.



**చెన్నారావుపేట, శాసనసభ ప్రతినిధి. ఆగస్టు 26 :** వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రాథమిక కేంద్రాలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వాలని అవసరమైతే హయ్యర్ సెంటర్ రేపర్ చేయడం జరుగుతుందన్నారు.సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలుహోతగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్,హాగ్లాజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురికాకుండా ఉండాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలుహా తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ చంద్ర, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సరోజ తదితరులు పాల్గొన్నారు

# ధైర్యపురి తండా నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

- పరిపాలన సౌలభ్యం కోసమే నూతన పంచాయతీ భవనాలు.
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 :** చింతపల్లి మండలం ధైర్యపురి తండాలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను సహచర మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ,పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేలను శాలువాతో సత్కరించారు.పరిపాలనా సౌలభ్యంతో పాటు మారుమూల పల్లెల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు కేటాయింపులు చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తున్న కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. పల్లెలో దవాఖానాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అధునాతన హంగులతో పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీ హరి నాయక్, జంగిటి నర్సింహ్మ,మాజీ ఎంపీపీ రవి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగరేకుల గోవర్ధన్,మాస భాస్కర్,శేఖర్ గౌడ్, కసారపు శ్రీను,ఎలిమినేటి నర్సింహ్మ, నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పిఎసిఎస్ డైరెక్టర్ ఈరటి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు క్షత్రగ్నారాజు,ఎరుకల జంగయ్య, కొండల్ యాదవ్,శేఖర్ గౌడ్,వసంత, శక్రునాయక్,శ్రీశైలం,పంచాయతీ రాజ్ డీఈజీవన్ సింగ్,ఎంపిడిఓ సుజాత, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శేఖర్, ఏపీవో శశిందర్ రెడ్డి,యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 15 లక్షల ఆస్తి నష్టం మిత్రునికి తోటి మిత్రుల ఆర్థిక సాయం.

## - రూ.43.500 ఆర్థిక సహాయం.



**చెన్నారావుపేట, శాసనసభ ప్రతినిధి.నవంబర్ 26 :** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మిత్ర బృందం మంగళవారం తమ ఔదార్యాన్ని చాటిచెప్పారు. తమ చిన్ననాటి మిత్రుడు పోతురాజు మహేష్‌హౌంట్ హౌస్, డీజే సామాన్లు ఇటీవల షాట్ సర్క్యూట్ తో విద్యుత్ ఘాతం చోటు చేసుకుని సుమారు 15 లక్షల ఆస్తి నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు, దోస్త్ కుటుంబానికి అండగా నిలవాలి అనుకున్నారు. మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయంగా సామాజిక మధ్యమాల ద్వారా రూ. 43,500 అందజేశారు. ఈ కార్యక్రమంలో డి రాజు, దామెర శ్రావణ్, ఎస్ కుమార్, రవికాంత్, గిరిబాబు, సంపత్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్ పేటలో ఉచిత గర్భకోశ పశు వైద్య చికిత్స శిబిరం.



**చెన్నారావుపేట, శాసనసభ ప్రతినిధి. నవంబర్ 26 :** జిల్లా పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ వరంగల్ జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలని స్థానిక పశు వైద్య శఖ అధికారి డాక్టర్ జే మంజిలాల్, పివిసి డాక్టరు బి రాధిక కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఖాదర్ పేట గ్రామంలో ఉచిత గర్భకోశ పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్య శాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని ఈ యెక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఈ శిబిరంలో 6 పశువులు రాగా 31ఎద్దులకు, 35 దూడలకు నట్టల నివారణ మందులు 3 కృత్రిమ గర్భధారణ 6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి జహంగీర్, బి లక్ష్మీనారాయణ, కె.ప్రసాద్, ఏ.రమేష్, బి.మధుకర్, సిహెచ్. ప్రసాద్, ఎండి అక్బర్, ఎల్.యాకుబ్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు.

## - ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సునీత.



**చెన్నారావుపేట, శాసనసభ ప్రతినిధి. నవంబర్ 26 :** హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్లకు బైబిల్ అయితే భారతీయులకు పవిత్ర గ్రంథం రాజ్యాంగం అని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురా లు సునీత అన్నారు.రాజ్యాంగం ఆమోదించి నేటికీ 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి జెడ్. పి. హెచ్ .ఎస్ లో ఇన్చార్జి హెచ్ఎం సునీత అధ్యక్షతన సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్ , హంస రామకృష్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ దేశ పౌరులకు న్యాయం, స్వచ్ఛ సమానత్వం, సౌభ్య తుల్యాలను అందిస్తున్న రాజ్యాంగాన్ని దాని ప్రాశస్త్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.రాజ్యాంగ పీఠికను చదివి అర్థం చేయించారు.అనంతరం విద్యార్థులతో రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రంగవల్లులతో రాజ్యాంగం గురించి చిత్రించారు.వివిధ రకాల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగి శశిధర్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్,రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్ పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

## - కోహిర్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్

జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలో గల దిగ్వాల్ గ్రామ శివారులోని గ్యాస్ పరిశ్రమ వెనుక గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. స్థానికులు గుర్తించి కోహిర్ పోలీసులకు సమాచారం అందించారు. మంగళవారం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉండవచ్చని ప్రాథమిక అంచనా వేశారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు



తెలిసినచో కోహిర్ ఎస్సై సతీష్ కు సమాచారం అందించాలని తెలిపారు.

# ధోనియాలలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

## - శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

కొండమల్లేపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 26 : కొండమల్లెపల్లి మండల పరిధిలోని దోనియాలలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను పార్టీ శ్రేణులు,అధికారులతో కలిసి మంగళవారం నాడు శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు జగదీష్,మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, పి ఆర్ ఎస్ సి తిరుపతయ్య,డి ఈ జీవన్ సింగ్,ఏ ఈ ఇందిరా, ఎంపీ డీఓ బాల్ రాజు రెడ్డి,ఏపీఓ యామని,యువ నాయకులు మహేందర్,సుభాష్ నాయక్,విప్పల పల్లి జితేందర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, జితేందర్,మల్లేష్, అందుగు ల ముత్యాలు,గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

మంచాల, శాసనసభ న్యూస్ నవంబర్ 26 : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహించిన పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకుని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. మొదటి స్థానములో ఉత్తీర్ణులైన ఆరుట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులను జన విజ్ఞాన వేదిక రాష్ట్రకమిటీ సభ్యులు సాయిబాబా, కన్వీనర్ అజ్మత్ ఖాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచాల ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసింహ్మ రెడ్డి, సలీం ఖాన్, తుల్జారామ్, డాక్టర్ జగన్నాథ్, మోతి లాల్, వెంకట్ నర్సయ్య, మండల యాదయ్య, కంబాల పల్లి శ్రీకాంత్ తదితర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ అజ్మత్ ఖాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులు సైన్స్



పట్ల ఆసక్తిని పెంచుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలన్నారు. మంచాల మండలంలో చెకుముకి పరీక్షలు నిర్వహించడానికి అనుమతి ఇచ్చిన గౌరవ మండల విద్యాధి కారి శ్రీ రామ్ దాస్ కు అయన కృతజ్ఞతలు తెలియజేసారు. మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు దన్యవాదాలు తెలియజేశారు.

# మహారాష్ట్ర లో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించింది

## - మాదగోని నరేందర్ గౌడ్

చందూర్ నవంబర్ 26 (శాసనసభ న్యూస్): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పాటు వివిధ రాష్ట్రాలో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ అభివృద్ధి మంత్రం పనిచేస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుపొందిన బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందని, ఉ త్తరప్రదేశ్ రాష్ట్రంలో యోగి ఆదిత్య నాథ్ సారధ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ పార్టీ లు విజయం సాధించిందని అన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల

## - బీటీ రోడ్డు ప్రారంభోత్సవంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన గ్రామస్తులు.

నాంపల్లి, శాసనసభ న్యూస్ నవంబర్ 26 : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మునుగోడు నియోజకవర్గ ంలోని నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామంలో సాగర్ హైవే దేవత్ పల్లి గేటు నుండి శర్భాపురం గ్రామం వరకు 4 కోట్ల 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5.7 కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించి న గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.నాంపల్లి మండలానికి మల్లేపల్లి దేవరకొండ పట్టణాలకు వెళ్లడానికి సాగర్ హైవే వరకు దశాబ్ద కాలంగా రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయిం ది. మల్లేపల్లి నాంపల్లికి రాకపోకలకు రవాణా అసౌకర్య ంగా ఉండేది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువైన తర్వాత ఈ రోడ్డుపై ప్రయాణించే పది గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి



చేయించారు. పనుల జాతరలో భాగంగా మంగళవారం కొత్తగా నిర్మించిన రోడ్డు ప్రారంభించడంతో 10 గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి, పూల వెంకన్న, గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ ముదిగొండ దుర్గయ్య, ముదిగొండ మల్లేష్, పూలపాక వెంకటేష్, పూలపాక నారాయణ, కొండల్ రత్నాకర్, సైదులు బొల్లంపల్లి, గణేష్ బత్తుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం తప్పక నియమ నిబంధనలు పాటించాలి

## - నల్లగొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్.






చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 : ప్రభుత్వ వైద్యులైన, ప్రైవేట్ వైద్యులైన మానవతా దృక్పథంతో పనిచేయాలని, వైద్యానికి వచ్చిన వారితో మర్యాదగా వ్యవహరించాలని నల్గొండ జిల్లా వైద్యాధి కారి పుట్ల .శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయ తీలో ని లౌక్యశ్రీ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్,రోగులు ఉన్న వార్డులను పరిశీలిం చారు. అక్కడికొచ్చిన చిన్నారి తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి హాస్పిటల్ ముందు పక్కాగా చార్జీల వివరాలు ఉండాలని, గోడకు డిస్ప్లే పెట్టి దాంట్లో రేట్లు ఉంచాలని ఆయన హాస్పిటల్ యజమాన్యానికి సూచించారు. క్వాలిఫికేషన్ లేకుండా వైద్యం చేసే వైద్యులపై, ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరిస్తామని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని ఆసుపత్రులను సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాల్ వెంకటేశ్వర నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. వంశీకృష్ణ ,హెచ్ ఈ ఓ. వి.వి .చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గొడుకొండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణం లో గుర్తు తెలియని యాచకుడుమృతి

హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :26 వతేది మంగళవారం నాడు ఉదయం 9:00 గంటల ప్రాంతంలో, మాల్ నుండి మర్రిగూడ వెళ్లేరోడ్డులో గోడకొండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ షట్టర్ నెంబర్-8 ముందు ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందడం జరిగింది. అతడు గత ఆరు నెలలుగా



మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో చిత్తు కాగితాలు,ఇతర వస్తువులను ఏరుకుంటూ భిక్షాటన చేస్తూ జీవిస్తూ, సోమవారం రోజు అనారోగ్యంతో చనిపోయినట్లుగా చింతపల్లి పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అతని వయసు సుమారు 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ఉండవచ్చని, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, బ్లూ కలర్ చెక్స్ కలిగిన ఫుల్ హ్యాండ్ షర్ట్ ధరించి ఉన్నాడు.గొడకొండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద వేణు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. మరణించిన వ్యక్తి గురించి ఏమైనా వివరాలు తెలిస్తే చింతపల్లి పోలీసులకు ఫోన్ 871 2670 230, 8712670156 సమాచార అందించాలని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి యాదయ్య తెలిపారు.